

# అంతిమం

నవల

రామా చంద్రమౌళి

# అంతిమం

(నవల)

## రామా చంద్రమౌళి

**అడ్రస్**

ప్రొఫెసర్ రామా చంద్రమౌళి

ఇం. నం. 11-24-498

టెలిఫోన్ భవన్ లేన్, పోచమ్మ మైదాన్

వరంగల్–506002

మొబైల్:9390109993

e-mail ID:chandramoulirama@gmail. com

© Author

© Ramachandramouli

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author.Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

'సగం జీవితం నన్ను కన్నవాళ్ళకోసం

సగం జీవితం నేను కన్నవాళ్ళకోసం

అసలు నా జీవితమేది. ?'

వెనక్కి తిరిగిచూసుకుంటే స్థూలంగా తన జీవితమంతా ఇంతే అనిపిస్తోంది.

జయరాజ్ కళ్ళుమూసుకున్నాడు అలసటగా. అసలతను ఎప్పుడూ అలసిపోయినట్టనుకోలేదు ఇన్నాళ్ళూ. మొదటిసారిగా ఈ మధ్య ఈ రకమైన ఏదోవ్యాకుల భావన పదేపదే మనసులో ములుకులా కదుల్తూ.. గుచ్చుకుంటోంది.

అతను గ్లోబల్ సర్కస్ గ్రీన్ రూంలో అద్దంముందున్నాడు.రాత్రి పదిన్నర. సెకండ్ షో.అన్ని ఐటంస్ ఐపోయి ఇక చిట్టచివరిఒళ్ళు గగుర్పొడిచే సాహసోపేతమైన, ఎంతో ప్రమాదంతో నిండిన తన రెండు ప్రదర్శనలతో ఇక ఆనాటి షో సమాప్తం.ఆ సర్కస్ కంపనీలో చేరి పదహారు సంవత్సరాలైంది. తనూ,శైల.. ఇద్దరూ ఆ సర్కస్ కంపనీకి ఒక ప్రత్యేక ఆకర్శణలూ, ఆస్తులూ ఐ అది ఆర్థికంగా ఆరోగ్యంగా కొనసాగడానికి కారకులుగా నిలుస్తూ వస్తున్నారు. కంపనీ యజమాని పరాశర్ రోజూ ఒక్కసారన్నా అంటూంటాడు

'జయరాజ్.. నువ్వూ శైలా లేకుంటే ఈ కంపనీ ఎప్పుడో మూతపడిపోయేది' అని.

పరాశర్ చెప్పేది పూర్తిగా వందశాతం నిజం.

శైల తన భార్య. ఒకానొక చిత్రమైన సందర్భంలో భార్యాభర్తలుగా మారి ఈ సర్కస్ కంపనీలో కొనసాగుతున్న తమను తమ ఈ అతి ప్రమాదకర విన్యాసాలు చేసే జంటగా ప్రపంచ సర్కస్ సంస్థలు గుర్తించి ఇంకా ఇంకా ఎక్కువ డబ్బు ఇస్తామని ఎన్నో ఆఫర్లు చేశాయి. కాని పరాశర్‌ను విడిచి వెళ్ళలేదు తాము. దానిక్కారణం ఒక్కటే.. పరాశర్, తామూ ఒకేరకమైన బాధితులు కావడమే. జీవితంలో చాలా మందికి తెలియని ఒక అత్యంత సత్యమైన విషయమేమిటంటే.. మనుషులు పడ్తున్న బాధ స్వభావ స్వరూపాల్ని బట్టికూడా ఒక సమూహంగా కలిసిమెలిసి ఉంటుంటారు. కుష్టువాళ్ళు ఒక సమూహం.. బిచ్చగాళ్ళు ఒక సమూహం.. తాగుబోతులు ఒక సమూహం.. ఒక నిర్దుష్టమైన వేదనతో బాధపడ్తున్న వాళ్ళందరూ ఒక సమూహం.. ఇలా.

పరాశర్ కూ తమకూ ఉన్న సామ్యమేమిటంటే. ,

పరాశర్ భార్య చిత్ర.. సర్కస్‌లో ఒక విన్యాసం చేస్తూంటే నలభై అడుగుల ఎత్తునుండి కిందపడి, వెన్నెముక

విరిగి కటిభాగపు క్రింది భాగమంతా చచ్చుబడిపోయింది. అప్పటినుండి ఆమె అంతే.. శాశ్వతంగా మంచంపైనే. బెడ్ రిడెన్. ఆమె శేష జీవితమంతా ఇక ఒక సుదీర్ఘ విషాదమై మిగిలిపోయింది.

పరాశర్ జీవితమంతా ఇక ఆమె సంరక్షణ, ఆలనాపాలనా.. అంతే. ఐతే అతను ఆమెను చాలా బాధ్యతగా చూసుకుంటాడు. ఎక్కడా కొద్దిగాకూడా విసుక్కోడు. ఆమెముందు అసంతృప్తినిగానీ, నిర్లక్ష్యాన్నిగానీ ప్రకటించడు. మానవ బాంధవ్యాన్ని ఒక అద్భుతమైన హృదయసంబంధంగా అభివర్ణిస్తాడు.

అంటాడు జయరాజ్.. "మనిషికి ఈ జీవితంలో ఎవరితో ఎంత ప్రాప్తమో అంతే లభిస్తుంది.. అంతకన్నా ఎంత ప్రాకులాడినా ఏమీ జరగదు.. దొరకదు"అని.

నిజమే అనిపిస్తుంది తనకు.

ఆ మాటకొస్తే తనకూ.. శైలకూ ఉన్న బంధంకూడా అటువంటిదే. నేపథ్యాలుకూడా చిత్రమైనవే.

తనది దొమ్మరి కులం. చిన్నప్పుడు తన తండ్రి గారడీ ఆట ఆడిస్తూ జీవనం కొనసాగించేవాడు. నాయిన డోలక్

వాయిస్తూ హల్ చల్ చేస్తూంటే జనంమధ్య తనురెండు కర్రలపంగలకు మధ్య గట్టిగా లాగికట్టిన తాడుపై చేతుల్లో బ్యాలన్సింగ్ బొంగును పట్టుకుని ఒడుపుగా నడుస్తూండేవాడు. ఏ కొద్దిగా ఫిస్లాయించినా కిందపడడం ఖాయం. చాలా ఏకాగ్రత, నైపుణ్యం, ధైర్యం ఉండాలి. కాని తనవిషయంగా అది తప్పనిసరి పరిస్థితి. బతికేందుకు వేరే ఏ అధారమూ లేదు. అందరూ తన్మయత్వంతో తన సాహసోపేతమైన 'వాకింగ్ ఆన్ ద రోప్' ప్రదర్శనను తిలకిస్తున్నపుడు తల్లీ చెల్లీ సత్తు గిన్నెలను పట్టుకుని ప్రేక్షకులనుండి చిల్లర పైసలను అడుక్కునేవారు. తర్వాత చిన్న ఇనుప రింగ్ నుండి దూరి బయటికి వచ్చే ఫీట్ ను చెల్లి చెసేది. తర్వాత తల్లి ఒక నల్లటి గుడ్డ ముసుగులో దూరి నాన్న ఒక మహోధృతిలో డోలక్ వాయించీ వాయించీ క్లైమాక్స్ కు తీసికెల్లిన తర్వాత మాయమై.. . తను వెళ్ళి ఆ ముసుగుపై నిలబడి కసాపిసా తొక్కుట.. తర్వాత చిల్లర పైసల వర్షం.

ఏపూటకాపూట.. నిత్యపోరాట జీవితం.

ప్రతి మనిషికీ జన్మతః ఒక వృత్తిపరమైన నేపథ్యముంటుంది. అది బాల్యంనుండే వాళ్ళను ప్రభావితం చేస్తూ ఒక మూలాధారమైన తత్వాన్ని స్థాపిస్తూ ప్రవర్తనను

నిర్దేశిస్తుంది. ఇక వాడి ఆలోచన, నడవడిక, చేష్టలు, స్వభావం అన్నీ వాటంతటవే రూపుదిద్దుకుంటాయి.

చిన్నప్పటినుండి తనకు తెలియకుండానే ఊళ్ళు మారుతూ మారుతూ ద్రిమ్మరితనం అలవాటైపోయింది. తిరగడం తిరగడం.. ఒకటే యాత్ర.

తిరగడం జీవితంలో ఒక భాగమై. ,

చెల్లి పద్నాలుగేళ్ళకే ఒకనితో లేచిపోయింది.

తనుకూడా అప్పుడు కరీంనగర్‌కు వచ్చిన ఒక సర్కస్ కంపనీ ట్రక్ లో రహస్యంగా దూరి.. రాత్రంతా ప్రయాణం చేసీ చేసీ.. తెల్లారి చూస్తే.. అది చంద్రపూర్. మహారాష్ట్ర.

గడ్డిలారీ దిగగానే,

ఎవరునువ్వు.. అని ప్రశ్న.

నాకే తెలియదు.. అని జవాబు.

ఏంజేస్తావు.. అని మళ్ళీ ప్రశ్న.

తెలియదు.. అని జవాబు.

ఐతే మాతోపాటే ఉండిపో.. అని ఒక అవకాశం.

వేరే మార్గంలేదుకదా. అందుకని.. 'సరే'అని జవాబు.

సర్కస్ కంపనీలోకి అదీ ప్రవేశం.

బతకాలి..అధర్మంగా, అన్యాయంగా కాకుండా తనకుతానుగా, స్వంతకాళ్ళపై నీతిగా బతకాలి.

ఏ పనొస్తుంది నీకు.. అని మళ్ళీ ప్రశ్న.

'వాకింగ్ ఆన్ ద రోప్'

'చాలు.. పద.. నడువ్ తాడుపై.. పరుగెత్తు తాడుపై.. పడిపోకుండా నిలదొక్కుకుంటూ,పడినా మళ్ళీ లేచి నిలబడ్తూ.. '

పోరాటం.. ఒంటరి అనివార్యమైన పోరాటం మొదలు.

అప్పుడు పరిచయమయ్యాడు ఒక అద్భుతమైన గ్రీక్ ఫ్రెండ్ డిమిట్రిస్ అదే సర్కస్‌లో. అతనితో స్టెల్లా. ముచ్చటైన జోడి. వాళ్ళు భార్యాభర్తలో, స్నేహితులో అవన్నింటినీ మించిన ఊహాతీతమైన మహామానవులో తెలియదు. కాని తనకు తెలిసినంతవరకు వాళ్ళు ఒకరు స్త్రీ మరొకరు పురుషుడు. అంతే.

వాళ్ళు చేస్తూండేవాళ్ళు ఈ 'నైఫ్ షూటింగ్' అనే సాహసోపేతమైన ప్రదర్శన సర్కస్‌లో.

చూసేవాడు తను.. పరిశీలనగా.. ఆసక్తిగా.. పులకించిపోతూ.

'నేర్చుకుంటావా' అన్నాడొకనాడు డిమిట్రిస్ తనతో ప్రేమగా, వాత్సల్యంగా.

'నేర్చుకోవచ్చా దీన్ని' అన్నాడు తను మహాశ్చర్యంగా.

'నథింగ్ ఈజ్ ఇంపాసిబుల్ 'అని ఒక రసహాసం.

అంతే.. ఇక కత్తుల వంతెనపై పరుగు ప్రారంభం.

'ఇప్పుడు నువ్వొక అసాధారణమైన విద్యను నేర్చుకుంటున్నావు. తపస్సు ఇది. ఏకాగ్రత, సునిశితత్వం, పట్టుదల ఇవే ప్రాణం దీన్ని నేర్చుకోడానికి' అన్నాడు డిమిట్రిస్.

అప్పుడే ప్రపంచ ప్రసిద్దిచెందిన తత్వవేత్త సోక్రటిస్ పుట్టిన గ్రీక్ నేలపైనుండి వచ్చిన డిమిట్రిస్ చెప్పిన పరమ తత్వమేమిటంటే.. 'మనిషి జీవితమంతా ఒక ప్రీడెటర్మైండ్ ప్రోగ్రాం జయరాజ్.. పుట్టిన ప్రతి మనిషీ దైవాజ్ఞప్రకారం ఏది చేయాలో అదే చేస్తూంటాడు. అది తప్ప మనిషి ఇంకే ఇతరమైందీ చేయలేడు.. మీ భారతీయ చింతన ప్రకారం శివునాజ్ఞ లేనిది చీమైనా కదలదుకదా.. అదే.' అని.

శిక్షణ ప్రారంభం.

లక్ష్యాన్ని గుర్తించడం.. గురిచూడడం.. గురితప్పకుండా లక్ష్యాన్ని ఛేదించడం.

చేతికి ఒక చాకు ఇవ్వబడింది. ఇరవై ఐదు ఫీట్ల దూరంలో ఒక గడ్డి బొమ్మ. బొమ్మ కంటిలోకి గురిచూసి చాకును విసరమని ఆజ్ఞ.

తను విసిరాడు ఉత్సాహంగా. కాని చాకు కనీసం బొమ్మదగ్గరికికూడా చేరలేదు సరికదా ఎక్కడో మధ్యలోనే పడిపోయింది.

'ఊహ సులువు. ఆచరణ కష్టం' అన్నాడు డిమిట్రిస్.

ఔను.. అని అర్థమైంది స్పష్టంగా.

ఇక మొదలైంది అసలు నడక. డిమిట్రిస్ ముందు.. తను వెనక.

"సర్.. రెడీ.. " అనే ధ్వని దర్వాజా దగ్గర.

జయరాజ్ లేచి నిలబడి పైనున్న పట్టు శాలువాను సవరించుకుని. " పద.. మేడం రెడీనా"అన్నాడు.

"మేడం బోర్డ్ పై ఉన్నారు. వ్యాఖ్యానం చేస్తున్నారు.. మీరు రావడమే తరువాయి"

జయరాజ్ సర్కస్ ఎరీనాలోకి ప్రవేశించాడు. అతని నరనరాల్లోకి తోటలోకి వసంతంలా అతనికే తెలియని ఒక విద్యుదుత్సాహం ముంచుకొచ్చింది. ఒక్క క్షణంలో ఈ సకల

ప్రపంచాన్నీ మరచి.. నిషా.. చప్పట్ల నిషా. జనం ప్రశంసించే పొగడ్తల శాశ్వత నిషా.

కళ్ళు జిగేళ్మనే విద్యుత్కాంతుల వెల్లువ. చుట్టూ వేల సంఖ్యలో క్రిక్కిరిసిన ప్రేక్షకులు. పిల్లలు,పెద్దలు,అభిమానులు.. ప్రత్యేకంగా సర్కస్ ను ప్రాణప్రదంగా ఇష్టపడే వ్యక్తుల సమూహాలు. ఒకటే చప్పట్ల ప్రవాహం.

మైక్‌లో చెబుతున్నారు చాలా గొప్పగా తను ప్రదర్శించబోయే 'నైఫ్ షూటింగ్'గురించి.

గడ్డకడుతున్న నిశ్శబ్దం.

బిగపట్టిన ఊపిరి బుస.

జయరాజ్ ఎదురుగా ఇరవైఐదు ఫీట్ల దూరంలో పదిఫీట్ల వ్యాసంతో చేయబడ్డ అందమైన చెక్క బోర్డ్ వైపు చూశాడు ఇక తన 'ట్రాన్స్' లోకి వెళ్తూ. ప్రపంచం అతనినుండి సెలవు తీసుకుంది. ఒంటరిగా జయరాజ్ ఏకాగ్ర తపస్సులో. ,

ఎదురుగా.. బోర్డ్.. మధ్యలో చేతులూ,కాళ్ళూ బంధించబడి శైల. ఆమెమీద పూర్తిగా ఫోకస్ చేయబడి లైట్లు. పూర్తి కాంతి జిగేళ్మని.

యాంకర్ చెబుతున్నాడు రెట్టించిన ఉత్సాహంతో.. ఇక జరుగబోతున్న విభ్రమాత్మక సాహసంగురించి.

అంతా గడ్డకట్టిన నిశ్శబ్దం. అందరి చూపులన్నీ శైలపైననే. ఇటు తనదిక్కుకూడా.

ఇక మెల్లగా శైల కట్టేయబడ్డ గుండ్రని బోర్డ్ తిరుగడం మొదలైంది.

తన ప్రక్క చేతినిండా తళతళ మెరుస్తున్న కత్తులతో ఒక మనిషి. అసిస్టెంట్.

ఒక కత్తి నందించాడు.

ఒకేఒక లిప్త.

తను అందుకోవడం.. శైలపైకి విసరడం.. అది రెప్పపాటులో ఆమె చెవిక్రింద,మెడప్రక్కన రఫ్ ఫ్ ఫ్మని దూసుకుపోయి కసుక్కున చిక్కి దిగిపోవడం. ,

హమ్మయ్య.. అని అందరూ ఊపిరి పీల్చుకుని. ,

మహాభారతంలో ద్రోణుడు ఏం కనిపిస్తోంది అర్జునా.. అని అడిగినప్పుడు పక్షి కన్ను మాత్రమే అని అర్జునుడు పరమ ఏకాగ్రతతో సమాధానం చెప్పినప్పటి పూర్తి కేంద్రీకృతమైన మానసిక స్థితి.

దృష్టినుండి సకలప్రపంచమూ అదృశ్యమై కేవలం ఎదురుగా మెల్లగా తిరుగుతూన్న బోర్డ్.. శైల.

మరొక కత్తి.. వెంటనే మరొకటి.. వెన్వెంటనే ఇంకొకటి ఛక్ ఛక్ ఛక్ మని వరుసగా బాణాలవలె దూసుకొస్తూ.. శైల నెత్తిపై,చెవులకు అటుప్రక్క, ఇటుప్రక్క, మెడకు మరో ప్రక్క, భుజాలపై.. అటూ ఇటూ.. చాచిన చేతులకు పైన.. కింద.. వ్రేళ్ళ కొసలదగ్గర.. నడుముకు ఈ ప్రక్క.. ఆ ప్రక్క.. తొడలకు ఈవైపు.. అటు ఆవైపు.. చివరికి పాదాలకింద మెరుపుల్లా దూసుకొచ్చి రెండు కత్తులు చిక్కుకుని.. మొత్తం పన్నెండు.

సర్కస్ ఆవరణంతా ఊపిరిబిగబట్టి.. స్థంభించి. ,

హమ్మయ్య.

ఒక్కసారిగా చప్పట్ల వర్షం. మోగిపోయింది గాలినిండా కరతాళధ్వనులతో.

జయరాజ్‌లో మాటలకందని మహానందం. శైలలో మళ్ళీ బతికి బయటపడ్డ తృప్తినిండిన గాఢోద్వేగం. నిత్యం ఒక మరణం.. ఒక పునర్ జననం. జీవితమంతా ఎడతెగని సాహసం.. ప్రతిరోజూ.

జయరాజ్ చటుక్కున వెళ్ళిపోయి మాయమయ్యాడు. రెండు నిముషాల్లో డ్రెస్ చేంజ్. ఒంటిపై బిగుతుగా మెరిసే ప్యాంట్ షర్ట్. శైల కట్లువిప్పగానే బోర్డ్ దిగుతూ,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Antimam**

* * *